563 పోస్టులతో గ్రూప్-1

▸ మొదటిపేజీ తరువాయి...

మరో 60 గ్రూప్ -1 పోస్టులకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. గత నోటిఫికేషన్‌లో ఇచ్చిన 503 పోస్టులతో పాటు ఈ 60 పోస్టులు కలిపి మొత్తం 563 పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్‌ను విడుదలైంది. ప్రిలిమ్స్ పరీక్షలు మే లేదా జూన్‌లో, మెయిన్‌ను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. ఈ పోస్టుల కోసం అభ్యర్థులు ఈ నెల 23 నుంచి మార్చి 14న సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచించింది. మార్చి 23 నుంచి 27 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల ఎడిటింగ్‌కు అవకాశమిచ్చారు. ఈ సారి ప్రిపరేషన్‌కు తక్కువ సమయమిచ్చారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రిలిమ్స్‌కు మూడు లేదా నాలుగు నెలలు, ఆ తర్వాత మెయిన్‌కు మూడు నుంచి నాలుగు నెలలే గడువునివ్వడం పట్ల అభ్యర్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

ఇవీ నిబంధనలు

- గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సిందే. అయితే వీరు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. కొత్త వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- ప్రిలిమ్స్ పరీక్షను ఆఫ్‌లైన్‌లో ఓఎంఆర్ లేదా.. ఆన్‌లైన్‌లో కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహిస్తారు. దీనిపై పూర్తి నిర్ణయాధికారం టీఎస్‌పీఎస్సీదే. ఆన్‌లైన్‌లో నిర్వహిస్తే నార్మలైజేషన్ చేస్తారు.
- మెయిన్స్ పరీక్ష వ్యాసరూపంగా ఉంటుంది. డిజిటల్ ప్రశ్నపత్రం లేదా.. ముద్రిత ప్రశ్నపత్రాన్నిస్తారు. ఈ పరీక్షలను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో నిర్వహిస్తారు.
- గరిష్ఠ వయోపరిమితిని 46 ఏండ్లకు పెంచారు. కొన్ని పోస్టులకు కనిష్ఠ వయోపరిమితి 18 ఏండ్లు, కొన్నింటికి 21 ఏండ్లుగా ఉంది.
- ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గరిష్ఠంగా ఐదేండ్లు, మాజీ సైనికులకు మూడేండ్లు, ఎన్సీసీ వారికి మూడు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఐదేండ్లు, వికలాంగులకు పదేండ్ల వయోపరిమితి సడలింపునిచ్చారు.
- దరఖాస్తు చేసే వారు పరీక్ష ఫీజుగా రూ.120 ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది.
- ఓఎమ్మార్ ప్రిలిమ్స్ పరీక్షను రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తారు. అభ్యర్థులు ఏవైనా 10 జిల్లాలను ఎంచుకోవాలి. కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ అయితే 10 ఉమ్మడి జిల్లాకేంద్రాల్లో నిర్వహిస్తారు.
- మెయిన్ పరీక్షను హైదరాబాద్ (హెచ్‌ఎండీఏ) పరిధిలోని నిర్వహిస్తారు. అవసరమైతే ఇతర జిల్లాల్లోను నిర్వహించే అవకాశముంది.
- ప్రిలిమ్స్‌ను 150 మార్కులకు, మెయిన్‌ను 900 మార్కులకు నిర్వహిస్తారు.

అంతా ప్రహసనం..

ఇలా ఒక నోటిఫికేషన్‌ను పబ్లిక్ సర్వీస్ కమిషన్ రద్దుచేయడం దాదాపు ఇదే తొలిసారి. స్వరాష్ట్రం సహా ఉమ్మడి రాష్ట్రంలోను ఇలాంటి దాఖలాలు లేవు. గతంలో లీకేజీలు వంటి కారణంగా పరీక్షలు రద్దయిన సందర్భాలున్నాయి.. కానీ ఒక నోటిఫికేషన్‌ను రద్దుచేయడం ఇదే మొదటిసారి అని టీఎస్‌పీఎస్సీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో గ్రూప్ -1 పరీక్ష పలు మార్లు వాయిదాపడింది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రిలిమ్స్ జరగగా, మెయిన్‌ను 2016లో నిర్వహించారు. అంతేకానీ నోటిఫికేషన్ రద్దుకాలేదు. రాజకీయ కారణాలతోనే నోటిఫికేషన్‌ను రద్దు చేశారన్న వాదనలు వినిపిస్తున్నాయి. తాను 20 ఏండ్లుగా ఏపీపీఎస్సీని, పదేండ్లు టీఎస్‌పీఎస్సీని దగ్గరగా పరిశీలిస్తున్నానని.. ఇలా ఎప్పుడు పరీక్ష రద్దుకాలేదని పోటీపరీక్షల శిక్షకురాలు దీపికారెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా తాజా నోటిఫికేషన్ రద్దుతో గతంలో దరఖాస్తు చేసిన వారి పరిస్థితి ఏంటన్న.. ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అభ్యర్థులు పదేండ్లుగా ఒకే సిలబస్‌ను చదువుతున్నారు. ఇప్పటికే సన్నద్ధమవుతున్న వారు కరెంట్ అఫైర్స్, జీకే వంటి అంశాల్లో కొత్తవి చోటుచేసుకోవటం అభ్యర్థులను కలవరపెడుతున్నది. గతంలో క్వాలిఫై అయిన వారు తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

మళ్లీ కేసుల చిక్కు..

గ్రూప్ -1 నోటిఫికేషన్ రద్దును కొంత మంది అభ్యర్థులు వ్యతిరేకిస్తున్నారు. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాల్సి రావటం, కొత్త వారు దరఖాస్తు చేయనుండటంతో పోటీ ఎక్కువవుతుందన్న వాదనలున్నాయి. నోటిఫికేషన్ రద్దుపై కోర్టునాశ్రయించే అవకాశాలున్నట్టు తెలుస్తున్నది. పేపర్ లీకేజీల కారణంగా ఏఈ, టీబీపీవో, ఏఈఈ, డీఏవో వంటి పరీక్షలు రద్దయ్యాయి. కానీ కమిషన్ ఆయా నోటిఫికేషన్లు రద్దుచేయలేదు. వీటిలో కొన్నింటికి పరీక్షలను నిర్వహించి ఇటీవలే ఫలితాలను సైతం ప్రకటించింది. ఇదే తరహాలో పరీక్షను నిర్వహిస్తే బాగుండేదని అభ్యర్థులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు.

20 రోజులు ఆలస్యంగా..

కాంగ్రెస్ ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఫిబ్రవరి 1న గ్రూప్ -1 నోటిఫికేషన్‌ను జారీచేస్తామని ప్రకటించారు. అయితే ఈ నోటిఫికేషన్‌ను జారీచేయడంలో ప్రభుత్వం విఫలమయ్యింది. దీనిపై అటు యువత.. రాజకీయపక్షాల నుంచి విమర్శల దాడి ఎదురయ్యింది. సోషల్ మీడియాలోను పలువురు రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తొలి జాబ్ గ్యారెంటీకే దిక్కులేకుండా పోయిందన్న విమర్శలొచ్చాయి. దీంతో ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరయ్యింది. ఎట్టకేలకు 20 రోజులు ఆలస్యంగా కొత్త నోటిఫికేషన్‌ను జారీచేసింది.

క్రెడిట్ కొట్టేందుకేనా..

వాస్తవానికి కొత్తగా చేర్చిన 60 పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశమున్నా రాజకీయ లబ్ధి కోసమే కొత్త నోటిఫికేషన్ వైపు ప్రభుత్వం మొగ్గుచూపింది. గత కేసీఆర్ ప్రభుత్వం 503 పోస్టులకు నోటిఫికేషన్ జారీచేసిందన్న వాదనలను చెరిపివేసేందుకు కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై రాష్ట్ర క్యాబినెట్‌లోను చర్చించినట్టు తెలిసింది. కొత్తగా చేర్చిన వాటితో సహా మొత్తం 563 పోస్టులను తామే భర్తీచేసినట్టు క్రెడిట్‌కొట్టేందుకే ఇలా చేసినట్టు రాజకీయ విశ్లేషకులుంటున్నారు.

ఎంపీడీవో పోస్టులే 140

ఆ తర్వాత అత్యధికంగా 115 డీఎస్పీ పోస్టులు

హైదరాబాద్, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ) : గ్రూప్ -1 పోస్టుల్లో అత్యధికంగా ఎంపీడీవో పోస్టులే ఉన్నాయి. మొత్తం 563 పోస్టుల్లో 140 ఎంపీడీవో పోస్టులుండగా, ఆ తర్వాత డీఎస్పీ పోస్టులు 115 ఉన్నాయి. కీలకమైన డిప్యూటీ కలెక్టర్ పోస్టులు 45 మాత్రమే ఉన్నాయి. మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 పోస్టులు 41 ఉన్నాయి. అభ్యర్థులు వయోపరిమితి, విద్యార్హతల ఆధారంగా ఆయా పోస్టులకు అర్హులవుతారు. కొన్ని పోస్టులకు మాత్రం ప్రత్యేకమైన విద్యార్హతలు అవసరం కాగా వాటి వివరాలిలా ఉన్నాయి.

విద్యార్హతలు..

- రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (ఆర్టీవో) ఉద్యోగాలకు బీటెక్ మెకానికల్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పూర్తిచేసి ఉండాలి.
- అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఉద్యోగానికి డిగ్రీలో కామర్స్, ఎకనామిక్స్ లేదా గణితం సబ్జెక్టుల్లో కనీసం సెకండ్‌క్లాస్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ పోస్టుకు ఆర్ట్స్, సైన్స్, కామర్స్ డిగ్రీ వారు అర్హులే అయినా. ఇద్దరు అభ్యర్థులకు సమాన మార్కులు వస్తే లేబర్ వెల్ఫేర్ అండ్ పర్సనల్ మేనేజ్‌మెంట్/ఇండస్ట్రియల్ లేబర్ రిలేషన్స్ స్పెషలైజేషన్‌తో సోషల్‌వర్క్ పీజీ పూర్తిచేసిన వారికి ప్రాధాన్యమిస్తారు.
- మిగతా అన్ని పోస్టులకు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు పోటీపడవచ్చు.

అడ్డంకిగా సివిల్స్

యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలు మే 26న జరగనున్నాయి. మెయిన్ సెప్టెంబర్‌లో జరుగనున్నది. గ్రూప్ -1 ప్రిలిమ్స్‌ను మే, జూన్‌లో నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. మెయిన్‌ను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో నిర్వహిస్తామని వెల్లడించింది. దీంతో అటు సివిల్స్‌కు.. ఇటు గ్రూప్ -1కు ప్రిపేరయ్యే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న వాదనలున్నాయి. రెండింటి సిలబస్ వేర్వేరుగా ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతాయని అభ్యర్థులంటున్నారు.

పోస్టుల వివరాలు	సంఖ్య	వయోపరిమితి (ఏండ్లు)	వేతనం (రూపాయల్లో)
డిప్యూటీ కలెక్టర్ (సివిల్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ బ్రాంచి)	45	18 -46	58,850- 1,37,050
డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (క్యాటగిరీ -2)	115	21-35	58,850- 1,37,050
కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (సీటీవో)	48	18-46	58,850- 1,37,050
రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (ఆర్టీవో)	04	21-46	54,220- 1,33,630
జిల్లా పంచాయతీ ఆఫీసర్	07	18-46	54,220- 1,33,630
జిల్లా రిజిస్ట్రార్	06	18 -46	54,220- 1,33,630
డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్	05	18-35	54,220- 1,33,630
అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్	08	18-46	54,220- 1,33,630
అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్	30	21-35	51,320 – 1,27,310
మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ -2	41	18-46	51,320 - 1,27,310
జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్/జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్	03	18-46	54,220- 1,33,630
జిల్లా బీసీ సంక్షేమాధికారి/అసిస్టెంట్ డైరెక్టర్	05	18-46	54,220- 1,33,630
డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్	02	18-46	54,220- 1,33,630
డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్	05	18-46	51,320- 1,27,310
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సెక్రటరీ ట్రెజరర్ గ్రేడ్ -1 (మెడికల్)	20	18-46	51,320- 1,27,310
అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ అసిస్టెంట్ లెక్చరర్ ఇన్ ట్రైనింగ్ కాలేజీ, స్కూల్	38	18-46	51,320- 1,27,310
అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్	41	18-46	51,320- 1,27,310
ఎంపీడీవో	140	18-46	51,320- 1,27,310
మొత్తం	563		

హరికృష్ణ సస్పెన్షన్ రద్దు చేసిన హైకోర్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 19, (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ హరికృష్ణకు హైకోర్టులో ఊరట లభించింది. లైంగిక వేధింపు అభియోగాలపై విచారణకు ఏర్పాటుచేసిన కమిటీలో ఆ ఆరోపణలు రుజువు కానందున ప్రభుత్వం చేసిన సస్పెన్షన్‌ను రద్దు చేసింది. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గత ఆగస్టులో జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ హరికృష్ణ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని జస్టిస్ పుల్లా కార్తీక్ విచారణ పూర్తిచేసి తీర్పు వెలువరించారు. పిటిషనర్‌పై ఎలాంటి విచారణ లేకుండా మంత్రి ఆదేశాలతో సస్పెండ్ చేయడాన్ని తప్పుపట్టారు. గత ఏడాది ఆగస్టులో హరికృష్ణపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో నాటి మంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వ కమిటీ విచారణలో లైంగిక ఆరోపణలు రుజువు కాలేదని హైకోర్టు తేల్చింది.

గ్రామ సభ తీర్మానాలపై వివరణ ఇవ్వండి

హైదరాబాద్, ఫిబ్రవరి 19, (నమస్తే తెలంగాణ): షెడ్యూల్డ్ ఏరియాల్లో కోరం లేకున్నా గ్రామసభ జరిపి తీర్మానాలు చేసేందుకు వీలుగా జీవో జారీ చేశారనే కేసులో వివరణ ఇవ్వాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి, కమిషనర్, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి, సంచాలకులు, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శులకు నోటీసులు జారీచేసింది. 4 వారాలకు వాయిదా వేస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలో క్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూ కంటి ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కోరం లేకపోయినా గ్రా మసభ నిర్వహించి తీర్మానం పొందేలా 2019లో జారీచేసిన జీవో వల్ల షె డ్యూల్డ్ ప్రాంతాల్లో హక్కులు కాలరాసేలా ఉన్నాయంటూ లంబాడీ హక్కు ల పోరాట సమితి నగర భేరీ ప్రధాన కార్యదర్శి భూక్యా దేవనాయక్ హైకోర్టును ఆశ్రయించారు.

క్లర్క్ ఉద్యోగాల పరీక్ష తేదీని మార్చండి

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ) : క్లర్క్ ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించే పరీక్ష తేదీల్లో మార్పు చేయాలని కోరుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)కి ఏపీపీఎస్సీ కార్యదర్శి లేఖ రాశారు. ఫిబ్రవరి 25న ఎస్‌బీఐ క్లర్కు నియామక పరీక్షను నిర్వహిస్తున్నది. అదే రోజు గ్రూప్–2 పరీక్షను ఏపీపీఎస్సీ షెడ్యూల్ చేసింది. రాష్ట్రానికి చెందిన కొందరు అభ్యర్థులు రెండు పరీక్షలకూ దరఖాస్తు చేసుకొన్నారని, వారు అవకాశం కోల్పోకుండా ఎస్‌బీఐ ఆ రోజు పరీక్షను మరో తేదీకి వాయిదా వేయాలని లేఖలో పేర్కొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ) : ఏపీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఎస్‌జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులను అనుమతించడం సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకమని పిటిషనర్ తరఫు న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదనలు వినిపించారు.

ఫస్ట్‌రాసిన వారికే వంద పర్సంటైల్

- ఒకే షిఫ్ట్‌లో ఎనిమిది మంది అభ్యర్థులకు సొంతం
- పేపర్ సులభంగా రావడమే కారణం
- జేఈఈ మెయిన్ -1లో ఇదీ పరిస్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్–1లో మొదటిరోజు తొలి షిఫ్ట్ పరీక్ష రాసిన వారిలో ఏకంగా ఎనిమిది మంది అభ్యర్థులు వంద పర్సంటైల్ మార్కులను సొంతం చేసుకొన్నారు. మొదటి రోజు పేపర్ సులభంగా రావడం.. మిగతా షిఫ్ట్‌ల్లో పేపర్ కఠినంగా రావడమే కారణం. ఆ తర్వాత జరిగిన తొమ్మిది షిఫ్ట్‌ల్లో ఇలా జరగలేదు. ఒకరిద్దరు మాత్రమే వంద పర్సంటైల్ సాధించారు.

కొందరికి మోదం..మరికొందరికి ఖేదం

జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్ -1 పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు రికార్డుస్థాయిలో 12.21 లక్షల అభ్యర్థులు హాజరయ్యారు. 2023లో 8.60లక్షల మంది హాజరు కాగా, ఈ ఏడాది 27 శాతం అధికంగా దరఖాస్తులొచ్చాయి. కఠినంగా ప్రశ్నపత్రాల వారికి ఎన్టీఏ కొన్ని మార్కులను కలుపుతుంది. కానీ, ఇది కొన్నేండ్లుగా ఫలితమివ్వలేదు. దీంతో కొందరికి మోదం.. మరికొందరికి ఖేదం అన్నట్టుగా పరిస్థితి తయారైంది. ఈ సారి కొన్ని సెషన్లలో ప్రశ్నలు, సమాధానాలను తప్పుగా ఇచ్చారు. ఆయా ప్రశ్నలను తొలగించడం, అందరికీ మార్కులు కలపడంతో ఫలితాలపై ప్రభావం చూపింది.

విశ్లేషణ ఇలా..

- జనవరి 27న మొదటి షిఫ్ట్‌లో ఏకంగా 8 మంది అభ్యర్థులకు వంద పర్సంటైల్ వచ్చింది. జేఈఈలో 23 మంది వంద పర్సంటైల్ సాధించగా, 30 శాతం మొదటి షిఫ్ట్‌లోనే ఇది సాధించారు.
- జనవరి 29న షిఫ్ట్–2లోనే నలుగురికి వంద పర్సంటైల్ వచ్చింది. జనవరి 30న జరిగిన షిఫ్ట్–2లో ముగ్గురే సాధించారు.
- జనవరి 31న షిఫ్ట్ –1లో మాత్రమే ఇద్దరు 300కు 300 మార్కులు సొంతం చేసుకొన్నారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఆరు షిఫ్ట్‌ల్లో ఆరుగురే వంద పర్సంటైల్ సొంతం చేసుకొన్నారు.

రేపటి నుంచి కానిస్టేబుళ్లకు శిక్షణ

- మొదటి దశలో 9,333 మందికి తర్ఫీదు
- రాష్ట్ర వ్యాప్తంగా 28 శిక్షణ కేంద్రాలు
- అవుట్, ఇండోర్‌లలో కొత్త కోర్సులు
- 'నమస్తే తెలంగాణ'తో ఏడీజీ అభిలాష బిస్త్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ) : కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికై, నియామక పత్రాలు అందుకొన్న వారికి ఈ నెల 21 నుంచి అధికారికంగా శిక్షణ ప్రారంభం కానున్నట్టు పోలీస్ ట్రైనింగ్ విభాగం ఐజీ, తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ ఏడీజీ అభిలాష బిస్త్ 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. పోలీసు అకాడమీతో కలిపి.. మొత్తం 28 కేంద్రాల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. రాజాబహదూర్ వెంకట్రామారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీతోపాటు టీఎస్‌ఎస్‌పీ బెటాలియన్లు, పోలీస్ శిక్షణ కళాశాలలు (పీటీసీలు), జిల్లా శిక్షణ కేంద్రాలు(డీటీసీలు), నగర శిక్షణ కేంద్రాలు (సీటీసీలు) ఇందుకు సిద్ధమయ్యాయని ఆమె వివరించారు. రాష్ట్రంలోని 11వేల మందికి మాత్రమే శిక్షణ ఇచ్చేందుకు ఆయా కేంద్రాల్లో వసతులు ఉండటంతో.. మొదటిదశలో 9,333 మందికి శిక్షణ ఇస్తామని వివరించారు. మిగిలిన వారి శిక్షణకు సంబంధించిన వివరాలు, తేదీలతో సహా త్వరలోనే వివరిస్తామని తెలిపారు. శిక్షణకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలీసు అకాడమీలో ఇప్పటికే 500 మం దికి పైగా ఎస్సైలు శిక్షణలో ఉండగా.. మరో 653 మంది మహిళా కానిస్టేబుళ్లకు శిక్షణ ఇవ్వనున్నారు. వరంగల్ పీటీసీలో 1000 మంది సివిల్, మేడ్చల్ పీటీసీలో 400 మంది ఏఆర్ మహిళా కానిస్టేబుళ్లకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఏడీజీ అభిలాష బిస్త్ తెలిపారు. మహిళలకు అసౌకర్యం లేకుండా.. మౌలిక వసతులు పూర్తిస్థాయిలో సమకూర్చినట్టు తెలిపారు.

అవుట్, ఇండోర్‌లలో కొత్త కోర్సులు

కొత్తగా పోలీసు ఉద్యోగ బాధ్యతలు తీసుకొనే వారికి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమర్థ శిక్షణ అందించేందుకు ఇం డోర్, అవుట్‌డోర్‌లలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టినట్టు అభిలాష బిస్త్ వెల్లడించారు. ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణకు, నార్కోటిక్ కేసుల నియంత్రణకు ప్రత్యేక కోర్సులను ప్రవేశపెడతామని తెలిపారు. స్విమ్మింగ్, డ్రైవింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పర్సనల్ అండ్ హెల్త్ మేనేజ్‌మెంట్ వంటి కొత్త కోర్సులను తెస్తున్నట్టు చెప్పారు. ప్రతి 30 మంది బ్యాచ్‌కు హెడ్‌కానిస్టేబుల్, ఆర్‌ఎస్సై అందుబాటులో ఉంటారని, శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్టు వెల్లడించారు. టీఎస్‌పీ కానిస్టేబుళ్ల శిక్షణను వీరితో పాటే మొదలు పెట్టేందుకు కసరత్తు చేస్తున్నది.

పశుసంవర్ధక శాఖ డైరెక్టర్‌గా మంజువాణి

హైదరాబాద్, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ): పశుసంవర్ధక శాఖ డైరెక్టర్‌గా మంజువాణి నియమితులయ్యారు. ప్రస్తుత డైరెక్టర్ రాంచందర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్ రాంచందర్‌ను టీఎస్‌ఎల్డీ సీఈవోగా నియమించింది. అయితే ఆకస్మిక బదిలీలపై ఆ శాఖలో జోరుగా చర్చ జరుగుతున్నది. మే నెలలో మంజువాణి పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ కొద్దికాలానికే రెగ్యులర్ డైరెక్టర్‌ను బదిలీ చేసి ఆమెను నియమించడంపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. రాంచందర్ ఆకస్మిక బదిలీని బీఎస్పీ అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ట్విట్టర్ వేదికగా ఖండించారు.

కరెంటు ఫెన్సింగ్‌లు వద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): గ్రామాలు, వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయకుండా చూడాలని, ఉన్నవాటిని తొలగించాలని పంచాయతీరాజ్‌శాఖను అటవీ శాఖ కోరింది. కరెంటు ఫెన్సింగ్‌లతో మనుషులు ప్రమాదాలకు గురై చనిపోతున్నందున వెంటనే వాటిని తొలగించాలని కోరుతూ అటవీ అధికారులు లేఖ రాశారు. పులులు, ఇతర క్రూరమృగాల నుంచి రక్షణగా పలువురు రైతులు, ప్రజలు తమ పొలాలు, ఇండ్ల చుట్టు విద్యుత్తు ఫెన్సింగ్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం పెంచినట్టు అధికారులు పేర్కొన్నారు.

గురుకులాల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

స్టాఫ్ అసోసియేషన్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి19 (నమస్తే తెలంగాణ): హైకోర్టు తీర్పును అనుసరించి కొత్త నియామకాలకు ముందుగానే గురుకులాల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు కల్పించాలని ప్రభుత్వాన్ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) స్టాఫ్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మిని స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు బీవీ కృష్ణారెడ్డి, కార్యదర్శి వడ్డేపల్లి ప్రభుదాస్, ట్రెటా అధ్యక్షుడు రిషికేశ్ కుమార్ సోమవారం ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. హైకోర్టు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకొని గురుకులాల్లో వెంటనే జీవో 317 ప్రకారం చేసిన బదిలీలు చేపట్టాలని కార్యదర్శిని కోరారు. తర్వాత, ఇదే విషయమై.. బీసీ గురుకులాల సొసైటీ కార్యదర్శి మల్లయ్యభట్టును వారు కలిసి వినతిపత్రం అందజేశారు.

డీఎల్, జేఎల్ పోస్టులకు డెమోల షురూ..

గురుకుల డిగ్రీ, జూనియర్ కాలేజీల్లోని లెక్చరర్ పోస్టుల భర్తీకి తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ట్రిబ్) చర్యలు చేపట్టింది. సోమవారం ఉదయం 8 గంటల నుంచే అభ్యర్థులకు డెమోలు ప్రారంభించింది. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, బాటనీ, మ్యాథమెటిక్స్ తదితర సబ్జెక్టుల వారీగా, అభ్యర్థులకు డెమోలు నిర్వహించింది. మంగళవారమూ డెమోలు కొనసాగుతాయి.

విద్యా - ఉద్యోగ సమాచారం

యూనిఫాం పోస్టులకు వయోపరిమితి రెండేండ్లు పెంపు

ప్రభుత్వం ఉత్తర్వుల జారీ • గ్రూప్ -1 నోటిఫికేషన్‌కూ వర్తింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో యూనిఫాం పోస్టులకు పోస్టులకు పోటీపడే వారికి వయోపరిమితిని మరో రెండేండ్లు పెంచింది. ఇప్పటికే ఐదేండ్లు పెంచగా, తాజాగా మరో రెండేండ్లు పొడిగిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులిచ్చింది. తాజాగా విడుదలైన గ్రూప్ -1 నోటిఫికేషన్‌లోనూ వయోపరిమితి సడలించింది. ఇదే విషయాన్ని సోమవారం విడుదలైన నోటిఫికేషనలో పొందుపరిచింది.

• ఇంటర్ హాల్ టికెట్ల విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల హాల్‌టికెట్లను ఇంటర్‌బోర్డు సోమవారం విడుదల చేసింది. ఈ నెల 28 నుంచి పరీక్షలు ప్రారంభంకానుండగా, ఫస్టియర్, సెకండియర్ విద్యార్థుల హాల్‌టికెట్లను కాలేజీ లాగిన్ ఐడీ ద్వారా ప్రిన్సిపాళ్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

• మార్చి 12న టీఎస్ పీఈసెట్ నోటిఫికేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): బీపీఈడీ, యూజీడీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీఎస్ పీఈసెట్)కు షెడ్యూల్ సోమవారం విడుదలైంది. మార్చి 12న నోటిఫికేషన్ విడుదల చేయనుండగా, 14 నుంచి మే 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆలస్య రుసుముతో మే 31 వరకు అవకాశం ఉన్నది. జూన్ 10 నుంచి 13 వరకు ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు నిర్వహిస్తారు.

• జపాన్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ): జపాన్‌లో పనిచేసేందుకు హోటల్ మేనేజ్‌మెంట్ సిబ్బంది ఎంపికకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్‌కామ్) మంగళవారం శంషాబాద్‌లోని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్‌లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నది. 20 నుంచి 27 ఏండ్ల వయసు, హోటల్ మేనేజ్‌మెంట్‌లో గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లు దరఖాస్తు చేసుకోవచ్చని టామ్‌కామ్ సీఈవో తెలిపారు.

• జేఎన్టీయూహెచ్‌లో రోబోటిక్స్ రిఫ్రెషర్ కోర్సు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): జేఎన్టీయూ హైదరాబాద్‌లో రోబోటిక్స్ అనే అంశంపై రిఫ్రెష్‌మెంట్ కోర్సును సోమవారం వీసీ కట్టా నరసింహారెడ్డి ప్రారంభించారు. మార్చి 2 వరకు రిఫ్రెషర్ కోర్సులో శిక్షణ ఉంటుందని తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
నం. C/C/592/Auctions/KMT/2024 తేది: 19-02-2024
PUB/0173
బహిరంగ వేలం
భారత రాష్ట్రపతి తరపున, CKN-BKL మధ్య కి.మీ. 505/12 వద్ద కుప్పగా పోయబడి ఉన్న సుమారు 70 టన్నుల బరువు గల లోడ్ చేయని బొగ్గు **ఖమ్మం** స్టేషన్ వద్ద **24-02-2024న 12.00 గంటలకు బహిరంగ వేలం** ద్వారా విక్రయించబడును.
సవివర వేలం నోటిఫికేషన్ కొరకు మా వెబ్‌సైట్ **www.scr.indianrailways.gov.in** లోని "tender"ను చూడగలరు.
డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్
A0203

भारत सरकार
अंतरिक्ष विभाग
राष्ट्रीय सुदूर संवेदन केंद्र
हैदराबाद -500 037, तेलंगाना भारत
टेलीफोन: +040-23884173 / 74
फैक्स: +040-23884179
सत्यमेव जयते
Government of India
Department of Space
National Remote Sensing Centre
Balanagar, Hyderabad – 500 037, Telangana, India
Telephone: +040-23884173 / 74
Fax: +040-23884179

निर्माण एवं अनुरक्षण समूह / CONSTRUCTION & MAINTENANCE GROUP
ई-निविदा सूचना / e-TENDER NOTICE

समूह प्रधान, सीएमजी, एनआरएससी, हैदराबाद द्वारा निम्नलिखित कार्य के लिए ऑन-लाइन निविदा आमंत्रित की जाती है।
Online tenders are invited by the Gr. Head CMG, NRSC, Hyderabad for the following works:

एनआईटी सं. NIT No.	कार्य का नाम / Name of work	अनुमानित प्राक्कलित लागत Approximate Estimated Cost (Rs.)	निविदा दस्तावेज डाउनलोड करने की अवधि Period during which the tender document can be downloaded	बोली अपलोड करने की अंतिम तिथि Last date for Bid uploading
NRSC/CMG/NIT/ET/79/23076/2023-24	एनआरएससी, शादनगर परिसर में मौजूदा आंतरिक सडकों का पुनर्निर्माण और संबंधित कार्य। Re-surfacing of existing internal roads and associated works at NRSC, Shadnagar Campus	₹ 58.90 लाख / Lakhs	From: 20.02.2024 से To : 29.02.2024 तक	Up to 05.03.2024 के 16:00 बजे /Hrs तक
NRSC/CMG/NIT/ET/80/23082/2023-24	एनआरएससी बालानगर परिसर चरण - I में सीमा दीवार के साथ एमएस फ्रेम और जीआई हेक्सागोनल बाड़ के साथ ग्रीन स्क्रीन दीवार के साथ व्यू कटर का निर्माण। Construction of View Cutter with Green screen wall made with MS frame and GI hexagonal fencing along the boundary wall at NRSC balanagar campus	₹ 22.45 लाख / Lakhs	From: 20.02.2024 से To : 29.02.2024 तक	Up to 05.03.2024 के 16:00 बजे /Hrs तक

विस्तृत एनआईटी एवं पात्रता मानदंड ईएमडी बोली संबंधित प्रलेख आदि www.tenderwizard.com/ISRO पोर्टल से देखा/डाउनलोड किया जा सकता है। किसी प्रकार के संशोधन, समय विस्तार, स्पष्टीकरण आदि वेबसाइट पर अपलोड किया जाएगा और किसी समाचार पत्र में प्रकाशित नहीं किया जाएगा। बोलीकर्ता अद्यतन जानकारी हेतु नियमित रुप से वेबसाइट देखें।
Detailed NIT and eligibility criteria, EMD bidding document, etc. can be viewed /download from www.tenderwizard.com/ISRO portal. All amendments, time extension, clarifications, etc. will be uploaded on website and will not be published in newspapers. Bidders should regularly visit website to keep themselves updated.
समूह प्रधान / Group Head
निर्माण एवं अनुरक्षण समूह / Construction & Maint. Group

ఏసీబీ వలలో అవినీతి అధికారిణి

జూబ్లీహిల్స్,ఫిబ్రవరి19 : రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారిణి సోమవారం నాడు లంచం తీసుకొంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయారు. హైదరాబాద్ నగరంలోని మాసబ్‌ట్యాంక్ పరిధిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న కే జగజ్యోతి బిల్లుల మంజూరుకు కాంట్రాక్టర్ బొడుకం గంగన్న నుంచి 84వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. దీంతో గంగన్న ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు లంచం తీసుకొంటున్న ఆమెను సోమవారం అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు.

జడ్చర్లలో జోరుగా బెల్టుషాపులు

- సమాచారమిస్తే రూ.10 వేలు ఇస్తానన్న
- స్థానిక ఎమ్మెల్యే ఫోన్ లిఫ్ట్ చేయని వైనం
- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తీరు నవ్వులపాలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కొత్తగా ఎన్నికైన కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల మాటలు కోటలు దాటాయి.. కానీ, చేతలే గడప కూడా దాటడం లేదు.. 'నా జడ్చర్ల నియోజకవర్గంలో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి బెల్టుషాపులు నడవద్దు.. ఎక్కడ షాపులు నడిచినా.. ఆ సమాచారం అందిస్తే రూ.10 వేలు నజరానా ఇస్తా' అని సాక్షాత్తు అధికార పార్టీ ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి జనవరి 21న ప్రకటించారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ నేతృత్వంలో జరిగిన పోలీస్ అధికారుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 1 నుంచి ఎట్టిపరిస్థితుల్లో గ్రామాల్లో, పట్టణాల్లో బెల్టుదుకాణాలు నడవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. కానీ, నియోజకవర్గవ్యాప్తంగా 24 గంటలు బెల్ట్ షాపులు బాజాప్తా నడుస్తున్నాయి. గ్రామాల్లో జాతర్ల సీజన్ కావడంతో బెల్ట్‌షాపు నిర్వాహకుల పంట పండుతున్నది. వీరి భరతం పడ్తానన్న ఎమ్మెల్యేకు సమాచారం ఇస్తే నజరానా వస్తుందని భావించిన జనం ఆశతో ఎమ్మెల్యేకు ఫోన్లు చేస్తే ఎత్తకపోవడంతో విస్తుపోతున్నారు. ఒకవేళ ఎత్తితే 'నాకేందుకు ఫోన్ చేస్తారు? పోలీసులకు చేయండి'..? మీకు బాధ్యత లేదా? అని కసురుకుంటున్నట్టు తెలిసింది. సోషల్ మీడియాలో సదరు ఎమ్మెల్యే నిర్వాకం ట్రోలింగ్ అవుతున్నది. వైన్సులు ఉన్నప్పటికీ 10 రూపాయలు, 20 రూపాయల చొప్పున ఎక్కువ ధర ఇచ్చి మరీ తెచ్చుకొని తాగుతున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేటలోని ఓ వైన్స్ నుంచి బెల్టు దుకాణంలో అమ్మేందుకు ఆటోలో మద్యం తీసుకెళ్తున్న దృశ్యం

వైద్య విద్య ఇన్‌చార్జి డైరెక్టర్‌గా వాణి

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర వైద్య విద్యాశాఖ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా డాక్టర్ ఎన్ వాణీని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమెకు మెడికల్ ఎడ్యుకేషన్ (అడ్మిన్) ఇన్‌చార్జి డైరెక్టర్‌గా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ త్రివేణి స్థానంలో వాణీ నియమితులయ్యారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు డాక్టర్ వాణీ ఇన్‌చార్జి బాధ్యతలలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.